విజేతలకు సర్టిఫికెట్లు పంపిణీ



రాయదుర్గం: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎఫ్‌డీడీఐలో ప్రారంభించిన క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఓయూ అధికారి డాక్టర్ రషీద్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు అవసరమని, క్రీడలతో వ్యాయామం చేసినట్లవుతుందన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డీడీఐ క్రీడల కోఆర్డినేటర్ శ్రీనివాసన్, సభ్యులు అనామిక, అమిత్‌పూరి, సందీప్‌మిశ్రా, అమిత్ తివారి, విద్యార్థులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి



చిట్కుల్‌లో మొక్కలు నాటుతున్న కమిషనర్

పటాన్‌చెరు టౌన్: పెరుగుతున్న కాలుష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్‌రావు అన్నారు. బుధవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ సాయి సంతోష్ కాలనీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వనమహోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా కమిషనర్ వెంకట కిషన్‌రావు మాట్లాడుతూ...పర్యావరణంను కాపాడడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్వో పృథ్వీ ,ఆర్ఐ ప్రవీణ్, ఆర్ఐ మాధురి, కాలనీవాసులు పాల్గొన్నారు.

మెడికవర్‌లో డెంటల్ సేవలు ప్రారంభం



డెంటల్ విభాగాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ శరత్‌రెడ్డి తదితరులు

మాదాపూర్: నోటి సంరక్షణపై దృష్టి పెట్టడం వల్ల దంత ఆరోగ్యాన్ని కాపాడవచ్చని మెడికవర్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శరత్‌రెడ్డి తెలిపారు. మాదాపూర్‌లోని మెడికవర్ ఉమెన్, చైల్డ్ ఆస్పత్రిలో బుధవారం ప్రత్యేకంగా పీడియాట్రిక్ డెంటల్ సేవలను ప్రారంభించారు. అనంతరం దంత ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రవీందర్‌రెడ్డి, గైనకాలజీ, పీడియాట్రిక్స్, నియోనాటాలజీ, డెంటిస్ట్రీ డాక్టర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్‌పల్లి మండలం వివేకానంద నగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, కూకట్‌పల్లి పార్టు డివిజన్‌ల పరిధిలోని పలువురికి బుధవారం ఎమ్మెల్యే గాంధీ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, పురేందర్ రెడ్డి, అష్రఫ్, మహిళలు పాల్గొన్నారు.

యూటర్న్‌లు.. ట్రాఫిక్‌జాంలు

డోయన్స్ కాలనీ నుంచి హెచ్‌సీయూ డిపో వరకు నిత్యం నరకమే..

రాంగ్‌రూట్ డ్రైవింగ్‌లతో తప్పని ప్రమాదాలు

శేరిలింగంపల్లి: యూటర్న్‌లతో ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయి. దీంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. శేరిలింగంపల్లిలోని డోయన్స్‌కాలనీ నుంచి హెచ్‌సీయూ డిపో వరకున్న రోడ్డులో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఈ రోడ్డు ద్వారానే ఐటీ కారిడార్, ఔటర్‌రింగు రోడ్డు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, ట్రిపుల్‌ఐటీ, జీఎంసీ బాలయోగి స్టేడియం, నగరానికి, ఉర్దూ యూనివర్సిటీ, ఎస్కీ, హెచ్‌సీయూ, నిథమ్, జీఐఎల్‌టీ వంటి ప్రాంతాలకు ఇతర విద్యా, శిక్షణా కేంద్రాలకు వెళ్ళడానికి ప్రధాన రోడ్డు. ఈ రోడ్డులో నిత్యం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రద్దీ పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.



దోయన్స్ కాలనీ యూటర్న్ వద్ద కిందపడ్డ మహిళను లేవదీస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్

యూటర్న్‌లతో సమస్యలు..

- పాత ముంబాయి రోడ్డులో డోయన్స్ కాలనీ వద్ద, హెచ్‌సీయూ ప్రధాన గేటు వద్ద యూటర్న్‌లను ఏర్పాటు చేశారు.
- సుదర్శన్‌నగర్, ఆలిండ్ కాలనీవాసులు, జీహెచ్‌ఎంసీ ఎదురుగా ఉన్న వంద ఫీట్ల రోడ్డు ద్వారా లింగంపల్లి వైపు వెళ్లేందుకు హెచ్‌సీయూ వద్ద ఉన్న యూటర్న్ నుంచి రావాల్సి ఉంది. ఈ యూటర్న్ కిలోమీటర్‌కు పైగా ఉండటంతో సమీపంలో డోయన్స్ కాలనీ యూటర్న్ వద్దకు రాంగ్ రూట్‌లో రాకపోకలు చేస్తున్నారు.



దోయన్స్ కాలనీ యూటర్న్ సమీపంలో నిలిచిపోయిన ట్రాఫిక్

- అదే విధంగా హెచ్‌సీయూ డిపో బస్సులు డోయన్స్, హెచ్‌సీయూ గేట్ వద్ద ఉన్న యూటర్న్‌ల వద్ద తిరిగే సమయంలో నిమిషాల వ్యవధిలో ట్రాఫిక్ స్తంభించిపోతుంది.
- బస్సులు, భారీ వాహనాలు యూటర్న్ తీసుకొనే సమయంలో అక్కడ రెండు వైపులా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోతున్నాయి. నిత్యం ఇదే పరిస్థితి
- నిత్యం ఒకరిద్దరితో పాటు రాంగ్‌రూట్‌లో వెళ్లే వారు కిందపడి ప్రమాదానికి గురవుతున్నారు.

డిపో ముందు రోడ్డులో మసీదుబండ రోడ్డును అందుబాటులోకి తెస్తే మేలు..

- హెచ్‌సీయూ డిపో ముందు నుంచి మసీదుబండ వైపు వెళ్లే రోడ్డును జంక్షన్ అభివృద్ధిలో భాగంగా 8 నెలల క్రితం బారికేడ్లు ఏర్పాటు చేసి రోడ్డును మూసివేశారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది.
- ఈ బారికేడ్ల ఏర్పాటుతో రాకపోకలు నిలిచిపోవడంతో బస్సులు, భారీ వాహనాలు డోయన్స్ కాలనీ, హెచ్‌సీయూ గేట్ వద్ద యూటర్న్ తీసుకొనే సమయంలో రెండు వైపులా వాహనాలు ఆగిపోతున్నాయి. అక్కడ కూడా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.



దోయన్స్ కాలనీ యూటర్న్ వద్ద రాంగ్‌రూట్‌లో వస్తున్న వాహనాలు

- మూసివేసిన రోడ్డును అందుబాటులోకి తీసుకొస్తే వాహనాలు సాఫీగా రాకపోకలు సాగించే అవకాశం ఏర్పడుతుంది. ఆదిశగా చర్యలు అవసరమని వాహనదారులు అభిప్రాయపడుతున్నారు.

జంక్షన్ అభివృద్ధిలో సిగ్నల్స్ కేబుల్ సమస్యలు తలెత్తాయి..

హెచ్‌సీయూ డిపో ముందు జంక్షన్‌ను అభివృద్ధి చేసే క్రమంలో కేబుల్ సమస్యలు తలెత్తడంతో సిగ్నల్స్ పనిచేయడం లేదు. దీంతో హెచ్‌సీయూ డిపో ముందు రోడ్డు మూసి వేయాల్సి వచ్చింది. సిగ్నల్స్‌కు మరమ్మతులు చేపట్టాలని ఇప్పటికే జీహెచ్‌ఎంసీకి లెటర్ రాశాం . ఆయా పనులు పూర్తి కాగానే హెచ్‌సీయూ డిపో ఎదురు రోడ్డులో రాకపోకలకు అనుమతిస్తాం. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం.

– సురేష్, ఇన్‌స్పెక్టర్, గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్



యూటర్న్ వద్ద..



హెచ్‌సీయూ డిపో ముందు మసీదుబండకు వెళ్లే రోడ్డులో బారికేడ్లు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థినులు హృతికా, హాన్సేశాలకు ప్రిన్సిపాల్ అభినందన



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఉమ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీవాణి

రామచంద్రాపురం (పటాన్‌చెరు): సీబీఎస్‌ఈ తైక్వాండో సౌత్ జోన్‌-1 టోర్నమెంట్ ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం కమల హైస్కూల్ ఆధ్వర్యంలో ఆగస్టు 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూల్, బీహెచ్‌ఈఎల్ విద్యార్థినులు ఎం.హృతికా, ఎం.హాన్సేశా రజత పతకాలు సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలు సెప్టెంబర్ 3 నుంచి 7వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్‌లో జరగనున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చెబోలు ఉమాశాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీవాణి విజేతలను అభినందించారు. జాతీయస్థాయిలోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ తెలిపిన వివరాల ప్రకారం .... మంగళవారం నిర్వహించిన డ్రైవ్‌లో నలుగురిని పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన వాహనదారులను బుధవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా ఒకరికి రూ.1500, మరో ముగ్గురికి రూ. వెయ్యి జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి/రాయదుర్గం: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేపట్టిన పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. కొండాపూర్ డివిజన్‌లో రూ.2.50 కోట్లతో, గచ్చిబౌలి డివిజన్‌లో రూ.1.56 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లిని ఆదర్శ నియోజకవర్గంగా తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గంగాధర్‌రెడ్డి, హమీద్‌పటేల్, నాయకులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు, వరదనీటి కాలువ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

అన్ని విభాగాలు ఒకే భవనంలో..

పటాన్‌చెరులో ప్రభుత్వ కార్యాలయాల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

పటాన్‌చెరు: ప్రజలకు ఒకే భవనంలో సేవలు అందించేలా.. పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి, గ్రామీణ నీటిపారుదల శాఖల కార్యాలయాలు, ఇంజనీరింగ్ విభాగాలు ఒకే భవనంలో ప్రజలకు సేవలు అందించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరులో ఆధునిక వసతులతో.. విశాలమైన ప్రాంగణాలలో శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో 16 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న పీవీ నరసింహారావు ఆడిటోరియం, రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఇంజనీరింగ్ బిల్డింగ్ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒకేసారి రెండు అంతస్తుల్లో రెండు వేల మంది ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. వచ్చే నెల రోజుల్లోగా ఆడిటోరియం, ఇంజనీరింగ్ భవనం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఆడిటోరియం ఎదురుగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. అనంతరం గౌతమ్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం డీఈ సురేష్, నీటిపారుదల శాఖ డీఈ రామస్వామి, జీహెచ్‌ఎంసీ ఈఈ సురేష్, డీఈ కృష్ణవేణి, ఏఈ శివకుమార్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

మియాపూర్ పోలీస్‌స్టేషన్ నంబర్లు

సీఐ శివ ప్రసాద్ – 9490617129
డీఐ రమేష్ నాయుడు – 8331013218
క్రైమ్ ఎస్ఐ నర్సింహారెడ్డి – 8712568331
సెక్టార్ – 1 ఎస్ఐ మల్లేశం – 9908696264
సెక్టార్ – 2(బి) ఎస్ఐ లింగం – 9640100405
సెక్టార్ -2(ఎ) ఎస్ఐ మౌనిక – 9502275682
సెక్టార్ – 3 ఎస్ఐ శిరీష రెడ్డి – 6302938266
సెక్టార్ – 4 ఎస్ఐ కృష్ణగౌడ్ – 8712567047
పెట్రోలింగ్ మొబైల్ (జాతీయ రహదారి నుంచి హఫీజ్‌పేట వైపు)– 8333993414
పెట్రోలింగ్ మొబైల్ (జాతీయ రహదారి నుంచి మియాపూర్ వైపు)– 8333993415

విద్యుత్ అధికారులు

మియాపూర్ ఏడీఈ హరికృష్ణ : 8712472695
మదీనగూడ సబ్‌స్టేషన్ ఏఈ: 8712472701
ఫ్యూజ్ ఆఫ్ కాల్ : 8712472718
లైన్ ఇన్‌స్పెక్టర్ : 9848633104
లైన్‌మెన్ ప్రవీణ్‌కుమార్ : 9866685448
మయూరినగర్ సబ్‌స్టేషన్
ఏఈ రవిచంద్ర : 8712472699
ఫ్యూజ్ ఆఫ్ కాల్ : 8712472716

చైన్‌మెన్‌లకు పోస్టింగ్‌లు

గచ్చిబౌలి: బదిలీపై వచ్చిన చైన్‌మెన్‌లకు శేరిలింగంపల్లి వెస్ట్ జోనల్ కమిషనర్ హేమంత్ బొర్ఖడే పోస్టింగ్‌లు ఇచ్చారు. టౌన్ ప్లానింగ్ చైన్‌మెన్‌లు ఆగస్టు 28న వెస్ట్ జోనల్‌లో రిపోర్ట్ చేశారు. మూసాపేట్ సర్కిల్ నుంచి వచ్చిన లింగంకు చందానగర్ సర్కిల్, ఎస్.విజయ్‌కుమార్‌కు యూసూఫ్‌గూడ, కూకట్‌పల్లి సర్కిల్ నుంచి వచ్చిన బి. లక్ష్మణ్‌ను శేరిలింగంపల్లి, జి.లచ్చయ్యను ఆర్సీపురం, పటాన్‌చెరు, చాంద్రాయణగుట్ట సర్కిల్ నుంచి వచ్చిన కరణ్‌కుమార్‌ను చందానగర్ సర్కిల్‌కు, ఖైరతాబాద్ సర్కిల్ నుంచి వచ్చిన మోహన్‌కుమార్, సత్యనారాయణకు శేరిలింగంపల్లి సర్కిళ్లకు కేటాయించారు.

విద్యుత్ సమస్యలు తలెత్తనివ్వొద్దు



హుడా కాలనీలో విద్యుత్ సమస్యలను తెలుసుకుంటున్న ఇంజనీర్ చంద్రశేఖర్

చందానగర్ : బస్తీబాట కార్యక్రమంలో తారానగర్ సెక్షన్ పరిధిలోని చందానగర్ హుడా కాలనీ లక్ష్మీ గణపతి టెంపుల్ ప్రాంతంలో సైబర్ సిటీ విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ బుధవారం పర్యటించారు. సెక్షన్ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై కిందిస్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఎల్‌టీ లైన్ కేబుల్ మార్పును పరిశీలించి పలు సూచనలు చేశారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వినాయక మండపాల, నిమజ్జనం వద్ద నిత్యం విద్యుత్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో గచ్చిబౌలి ఏడీఈ శివకృష్ణ ప్రసాద్, తారానగర్ సెక్షన్ లైన్‌మెన్ రాజు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

వాతావరణ నియంత్రణలో సముద్రాలు కీలకం

రాయదుర్గం: వాతావరణ నియంత్రణలో సముద్రాలు కీలకం అని, ప్రపంచంలో అతిపెద్ద పర్యావరణ వ్యవస్థగా ఉన్న మహాసముద్రాలను విధ్వంసం చేసే హక్కు ఎవరికీ లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత చీఫ్ సెక్రెటరీ ఎస్‌వి సుబ్రహ్మణ్యం అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా క్యాంపస్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చమురు లీకేజీలతో ఏర్పడుతున్న సముద్ర కాలుష్యాన్ని నివారించడం అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సముద్ర తీర ప్రాంతాల్లో నెలకొన్న అనేక పరిశ్రమల వ్యర్థాలు సముద్ర కాలుష్యాన్ని సృష్టిస్తున్నాయన్నారు. ప్రపంచంలోని మహా సముద్రాలు భూమి ఉపరితలంపై 71 శాతం సముద్రపు నీటితో ఆక్రమించబడి లక్షలాది సముద్ర జాతులకు నివాసంగా నిలిచి, అపారమైన జీవవైవిధ్యాన్ని పోషిస్తున్నాయని గుర్తు చేశారు. సముద్రాలు భూమి ఉపరితలంపై ఉన్న కార్బన్ డయాక్సైడ్, వేడిని తీసుకుంటూ వాతావరణ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తూ ఉన్నాయన్నారు. 'ఎస్కీ' డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు మాట్లాడుతూ రసాయనాలు, పురుగుమందులు, భారీ లోహాలు, పరిశ్రమల వ్యర్థాలు సముద్రాల్లో పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నివారణకు ప్రభుత్వాల కన్నా ప్రజలే బాధ్యతగా వ్యవహరిస్తే సముద్ర కాలుష్యం ఉండదన్నారు. క్లైమేట్ చేంజ్, పర్యావరణం, వాటర్ రిసోర్సెస్, పవర్ అండ్ ఎనర్జీ తదితర విషయాలపై ఇక నుంచీ ప్రతి యేటా ఎస్కీ క్యాంపస్‌లో పదివేల మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్‌జీ ప్రసాద్, వెంకట్‌రెడ్డి, సెంటర్ ఫర్ క్లైమేట్ చేంజ్ హెడ్ డా.చంద్రకళ, ఫ్యాకల్టీ డాక్టర్ ఆది నరేష్, చీఫ్ లక్ష్మీకాంతరావు, డా.రాజారావు, ఇతర విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ, అధికారులు పాల్గొన్నారు.



సరస్వతీ అవధాన పీఠంలో టీచర్స్ డే



వేడుకలలో బ్రహ్మశ్రీ నాగఫణిశర్మ తదితరులు

మాదాపూర్: శేరిలింగంపల్లి ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మాదాపూర్‌లోని శ్రీ సరస్వతి అవధాన పీఠంలో టీచర్స్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ పాల్గొని విద్య విలువలను, గొప్పతనం గూర్చి వివరించారు. విద్యార్థులలో క్రమశిక్షణ, సోషల్ మీడియా ప్రభావం, ఉపాధ్యాయుల బాధ్యతలపై పలువురు ప్రసంగించారు. అనంతరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, అలాగే బెస్ట్ టీచర్ అవార్డులను ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ వి.జగదీశ్వర్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్‌రెడ్డి, ఉమెన్ చైల్డ్ సేఫ్టీవింగ్ డీసీపీ సుజన కర్ణం, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , శేరిలింగంపల్లి ఎంఈవో కె.వెంకటయ్య , హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

1.023 కిలోల గంజాయి, 94.2 గ్రాముల చరస్ స్వాధీనం

చందానగర్ : శేరిలింగంపల్లి మండలం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలో గంజాయి, చరస్‌లు విక్రయిస్తున్న ఇద్దరిని బుధవారం శంషాబాద్ ఎస్టీఎఫ్, డీటీఎఫ్ టీమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలు...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన జోగి వంశీ కృష్ణ (27) హిమాచల్ ప్రదేశ్‌లో వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపారంలో నష్టాలు రావడంతో 94.2 గ్రాముల చరస్ తీసుకొని వచ్చి మియాపూర్ హఫీజ్‌పేట్ ప్రాంతంలో విక్రయిస్తుండగా ఎస్టీఎఫ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

గంజాయి విక్రయిస్తూ....

జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ మండలంకు చెందిన జె.సంతోష్ అలియాస్ శర్మ (23) కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుంచి 1.023 కిలోల గంజాయి తీసుకొని వచ్చి మాదాపూర్, చందానగర్ పరిసర ప్రాంతాలలో విక్రయిస్తుండగా డీటీఎఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 1.023 కిలోల గంజాయి, స్కూటీ స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని శేరిలింగంపల్లి మండల ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

గౌరీతనయా.. గజాననా..


శేరిలింగంపల్లి : గౌరీ తనయుడు నిత్య పూజలందుకుంటున్నాడు. ఆయా గణేశ్ మంటపాల వద్ద ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పెద్ద సంఖ్యలో కాలనీ ,బస్తీవాసులు స్వామి వారిని దర్శించుకుంటున్నారు. ఇప్పటికే చాలాచోట్ల నిమజ్జనాలు కాగా శనివారం పూర్తిస్థాయిలో నిమజ్జన ప్రక్రియ జరగనుంది.



గాలిదొడ్డిలో..




నానక్‌రాంగూడ లోధబస్తీలో ..



నీలవర్ణంలో దర్శనమిచ్చిన గణేష్‌గడ్డ గణనాథుడు



మధురానగర్‌లో..



నానక్‌రాంగూడలో..



శేరిలింగంపల్లిలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, స్థానికులు



మాదాపూర్‌లో .. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్, స్థానికులు



మియాపూర్ పీఏనగర్‌లో.. కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు